

www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY



సంపుటి: 01 | సంచిక: 233 | హైదరాబాద్ | ఆదివారం | 14-12-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు




## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

**కలుషితాహారం కేసులు కనిపించడం లేదా**

**మెస్సీతో ఫుట్‌బాల్ మీదున్న ధ్యాస పిల్లల మీద ఉండదా?**

### సిఎం రేవంత్‌పై హరీష్ రావు ఆగ్రహం

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

రేవంత్ రెడ్డి పిల్లల పాలిట 'పాయిజన్ 2047'గా మారాడని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. పేద పిల్లల మీద ముఖ్యమంత్రి పగబట్టాడు. రెండేండ్లలో 116 మంది పిల్లలను పొట్టన పెట్టుకున్నాడని చెప్పారు. ఇంతమంది విద్యార్థులు చనిపోతున్నా రేవంత్ రెడ్డికి కనీసం చీమకుట్టినట్లయినా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ రెండేండ్ల పాలనలో స్కూలు విద్యార్థులకు కనీసం పట్టెడన్నం పెట్టలేక పోతున్నావని మండిపడ్డారు. విద్యాశాఖమంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ అట్టర్ ఫ్లాప్ అయ్యాడని దుయ్యబట్టారు. ఫుడ్ పాయిజన్ బారిన పడి హైదరాబాద్ కింగ్ కోఠి దవాఖానలో చికిత్స పొందుతున్న బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్ కలిసి హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో ..మిగతా 3లో




# హైదరాబాద్‌లో మెస్సీ మానియా !

**ఉర్రూతలూగించిన సీఎం రేవంత్ రెడ్డి, మెస్సీ**

**మెస్సీ రాకతో హైదరాబాద్ కు సరికొత్త కళ**

**ఉప్పల్ స్టేడియంలో అభిమానుల కేరింతలు**

**సింగరేణి ఆర్ఆర్ 9 తరపున రేవంత్..**

**అపర్ణా మెస్సీ ఆల్ స్టార్స్ తరపున మెస్సీ**

**ప్లేయర్లుగా తెలంగాణ గురుకుల విద్యార్థులు**

**అంతర్జాతీయంగా మారుమోగిన హైదరాబాద్ పేరు**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ రాకతో హైదరాబాద్ నగరం బ్రహ్మాండమైన ఉత్సాహంలో మునిగిపోయింది. గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్ ఉర్రూతలూగేలా సాగింది. సింగరేణి ఆర్ఆర్9 జట్టు తరపున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అపర్ణా మెస్సీ ఆల్ స్టార్స్ జట్టు తరపున మెస్సీ ఆడిన ఈ మ్యాచ్ అభిమానులకు మరచిపోలేని అనుభూతిని అందించింది.

స్టేడియం అంతా అభిమానుల కేరింతలతో దద్దరిల్లింది. వేలాది మంది ఫుట్‌బాల్ ప్రేమికులు మెస్సీని ఒక్కసారి చూడటానికే స్టేడియం వద్ద పోటెత్తారు. మ్యాచ్ ప్రారంభమైన ..మిగతా 3లో

## ఐబొమ్మ రవి కస్టడీలో ఉండగా అఖండ 2 పైరసీ ఎలా వచ్చింది?

**థియేటర్లలో అధిక ధరలతో సామాన్యులను దోపిడీ చేస్తున్నారన్న నారాయణ**

**ప్రభుత్వాలు మల్టీప్లెక్స్‌లను కట్టడి చేయాలని డిమాండ్**

**టికెట్ల ధరల వల్లే ప్రేక్షకులు థియేటర్లకు దూరమవుతున్నారని వ్యాఖ్య**




02

## బలవంతపు వసూళ్లు చేస్తే జైలే..

**ట్రాన్స్‌జెండర్లకు సీపీ సజ్జనార్ వార్నింగ్**


**చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ**

02

**అమీర్‌పేటలో సుమారు 250 మందితో పోలీసుల సమావేశం**

**వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు**

**ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని గౌరవంగా బతకాలని సూచన**



## మోడ్రన్ స్లాటర్ హౌసులు లతోనే మూసీ బ్యూటిఫికేషన్

**హైడ్రాతో పేదలకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదు**

**చెరువులను కాపాడాలంటే పేదలకు ఆల్టర్నేట్ గా ఇల్లని ఇవ్వాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్**



03



## తిరువనంతపురంలో బీజేపీ చారిత్రాత్మక విజయం..

**క్షేత్రస్థాయిలో కార్యకర్తల కృషి వల్లే బీజేపీ గెలిచిందన్న మోదీ**

**కేరళ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని ప్రజలు విశ్వసించారని వ్యాఖ్య**

**నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఈ ఎన్నికలు నిదర్శనమన్న శశిథరూర్**

**తిరువనంతపురం, (సిద్దిపేట పవర్):**

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతోషం వ్యక్తం చేశారు. ఇది కేరళ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన మలుపు అని ఆయన అభివర్ణించారు. దాదాపు నాలుగున్నర దశాబ్దాలుగా అధికారంలో ఉన్న ..మిగతా 2లో

## సీఎం రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారు

**స్థానిక ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయన్న ఈటల**

**కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని విమర్శ**

**కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్**

**ప్రజా సమస్యలను పక్కన పెట్టి మెస్సీతో ముఖ్యమంత్రి మ్యాచ్ ఆడుతున్నారని మండిపాటు**



02

## ఏపీ, తెలంగాణ మధ్య మళ్లీ ప్రాజెక్ట్ ఫైట్

**పోలవరం–నల్లమల సాగర్‌పై తెలంగాణ అభ్యంతరం**

**సుప్రీంకోర్టుకు వెళ్లే నిర్ణయం**

**సింఘ్వీతో తెలంగాణ అధికారుల భేటీ**

**కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్న రాష్ట్రం**




02

## రెండో దశ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**క్షేత్రస్థాయిలో పటిష్ట భద్రత**

**ఎన్నికల సామగ్రిని పరిశీలించిన అధికారులు**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రంలో రెండో దశ పంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల హడావిడి నెలకొంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు చివరి దశకు చేరుకోవడంతో అధికారులు క్షేత్రస్థాయిలో నిఘా పెంచారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఎన్నికల సామగ్రిని ఎన్నికల అధికారులు శనివారం పరిశీలించారు. పోలింగ్ బూత్‌లకు పంపించాల్సిన ఈవీఎంలు, బ్యాలెట్ పేపర్లు, ముద్రలు, ఓటర్ల జాబితాలు తదితర సామగ్రి సక్రమంగా ఉన్నాయా లేదా అన్నదానిపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఎలాంటి లోపాలు లేకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన సూచనలు సిబ్బందికి అందజేశారు. భద్రతా పరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని పోలీసు శాఖ కూడా అవసరమైన ఏర్పాట్లు చేసింది. ఇక ఓటు హక్కును ..మిగతా 2లో



## నల్లమల సాగర్‌ను అడ్డుకుంటాం

**ఈ ప్రాజెక్టుతో తెలంగాణకు అన్యాయం**

**బనకచర్ల పేరు మార్చి కొత్త ప్రాజెక్టు తెచ్చారు**


**తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్రం నిధులివ్వాలి**

**చాలా ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నాయి**

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీకి లేఖ రాశారు. ఈ లేఖలో కృష్ణా, గోదావరి నదుల నీటి కేటాయింపులు, తెలంగాణ ప్రాజెక్టులకు అనుమతులు ఆంధ్రప్రదేశ్ (ఏపీ) ప్రతిపాదిస్తున్న ..మిగతా 2లో



# నల్లమల సాగర్ ను అడ్డుకుంటాం

మొదటిపేజీ తరువాయి



కొత్త ప్రాజెక్టులపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ లేఖను రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా కేంద్రానికి అందజేశారు. ఈ విషయం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య దీర్ఘకాలిక నీటి వివాదాలను మరోసారి ఉద్భృతం చేసింది.

**'నల్లమల సాగర్' ప్రాజెక్టుపై తీవ్ర వ్యతిరేకత**

లేఖలో మంత్రి ఉత్తమ్ ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పోలవరంనల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టును తీవ్రంగా వ్యతిరేకించారు. గోదావరి నది నీటిని నల్లమల అడవుల గుండా టన్నెల్ మార్గంలో తరలించి, వెలిగొండ మరియు నల్లమల సాగర్ జలాశయాలకు చేర్చే ఈ ప్రాజెక్టు గతంలో ప్రతిపాదించిన పోలవరంబనకచర్ల ప్రాజెక్టుకు బదులుగా తీసుకొచ్చిన మార్పు మాత్రమేనని ఆరోపించారు. ఇది 1980లో బచావత్ ట్రిబ్యునల్ (గోదావరి వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్) తీర్పుకు విరుద్ధంగా ఉందని, తెలంగాణకు చెందిన గోదావరి నీటి వాటాను దిగ్భందించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

గతంలో పోలవరంబనకచర్ల ప్రాజెక్టు ప్రీఫీజిబిలిటీ రిపోర్టును కేంద్ర అటవీ పర్యావరణ శాఖ తిరస్కరించినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు పేరు మార్చి, డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డీపీఆర్) తయారీకి టెండర్లు పిలిచిన ఏపీ చర్యలను కేంద్రం అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. అదనంగా, కర్ణాటక ప్రతిపాదిస్తున్న *ఆల్మట్టి డ్యాం* ఎత్తు పెంచే ప్రయత్నాలకు, భూ సేకరణకు అనుమతులు నిరాకరించాలని కోరారు.

**తెలంగాణ ప్రాజెక్టులకు నిధులు, అనుమతులు కోరిన విజ్ఞప్తి**

మంత్రి ఉత్తమ్ లేఖలో తెలంగాణలోని పలు కీలక సాగునీటి ప్రాజెక్టులకు త్వరిత అనుమతులు మరియు నిధులు కేటాయించాలని కోరారు. ముఖ్యంగా 20262031 కాలానికి సంబంధించి *ప్రధాన మంత్రి కృషి సించాయీ యోజన (PMKSY) ఏఐబీపీ* కింద నిధులు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్టులు:

**ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి**

నారాయణపేటకొడంగల్ లిఫ్ట్, సీతారామ లిఫ్ట్, పాలమూరురంగారెడ్డి లిఫ్ట్
ముక్తేశ్వర లిఫ్ట్, మోడికుంట వాగు
చనకకొరాట, అలాగే, *కృష్ణా వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ 2* విచారణను త్వరగా పూర్తి చేసి, ఈ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని కోరారు. పాలమూరురంగారెడ్డి తొలి దశ మరియు సమ్మక్కసారక్క ప్రాజెక్టుల డీపీఆర్‌లు ఇప్పటికే కేంద్ర జల సంఘానికి సమర్పించినట్లు తెలిపారు.

**రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలు**

కృష్ణా మరియు గోదావరి నదుల నీటి కేటాయింపులు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య దశాబ్దాలుగా వివాదాస్పదం. బచావత్ ట్రిబ్యునల్ (1970లు) గోదావరి నీటిని రాష్ట్రాల మధ్య ఒప్పందాల ఆధారంగా కేటాయించింది, కానీ కొత్త ప్రాజెక్టులు ఈ ఒప్పందాలను ఉల్లంఘిస్తాయని తెలంగాణ ఆరోపిస్తోంది. కృష్ణా నది విషయంలో కూడా ట్రిబ్యునల్ 2 విచారణ కొనసాగుతోంది, తెలంగాణ 70% వాటా కోరుతోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ లేఖ ద్వారా రాష్ట్ర ప్రయోజనాలను గట్టిగా కాపాడే ప్రయత్నం చేస్తోందని చెప్పవచ్చు. కేంద్రం నుంచి సానుకూల స్పందన వస్తే తెలంగాణలోని కరువు ప్రాంతాలకు సాగునీరు అందే అవకాశం పెరుగుతుంది. ఈ విషయంపై రెండు రాష్ట్రాల మధ్య చర్చలు కొనసాగే అవకాశం ఉంది.

# ఏపీ, తెలంగాణ మధ్య మళ్లీ ప్రాజెక్ట్ ఫైట్

- పోలవరం–నల్లమల సాగర్‌పై తెలంగాణ అభ్యంతరం
- సుప్రీంకోర్టుకు వెళ్లే నిర్ణయం
- సింఘ్వీతో తెలంగాణ అధికారుల భేటీ
- కేంద్రంపై ఒత్తిడి పెంచుతున్న రాష్ట్రం

హైదరాబాద్, (సిద్దిపేట పవర్):

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టాలని నిర్ణయించిన పోలవరంనల్లమల సాగర్ ఇరిగేషన్ ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరోసారి నీటి వివాదానికి కారణమైంది. ఈ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని భావిస్తున్న తెలంగాణ ప్రభుత్వం, దీనిని ఏ విధంగానైనా అడ్డుకోవాలని కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా, ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టులో అభ్యంతరాలు దాఖలు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ న్యాయ పోరాటం కోసం సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించాలని ప్రభుత్వం అభ్యర్థించింది. దీనికి సంబంధించి ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర ఇరిగేషన్ అధికారులు సెక్రటరీ రాహుల్ బొజ్జ, అడ్వైజర్ ఆదిత్యనాథ్ దాస్, సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ సమావేశంలో ఇప్పటివరకు జరిగిన పరిణామాలు, ప్రాజెక్టు ప్రతిపాదనలు, అలాగే ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం గోదావరి, కృష్ణా నదీ జలాల పంపకాల విషయంలో నెలకొన్న గందరగోళ పరిస్థితులను వివరించనున్నారు.

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యంగా లేవనెత్తుతున్న అభ్యంతరం ఏమిటంటే, ఈ పోలవరంనల్లమల సాగర్ ప్రాజెక్ట్ గతంలో తాము అడ్డుకున్న పోలవరం బనకచెర్ల ప్రాజెక్టునే పేరు మార్చి మళ్లీ తెరపైకి తీసుకొచ్చారనేది. ఒకవైపు నదీ జలాల పంపకాల విషయంలో ట్రిబ్యునల్ విచారణ జరుగుతున్నప్పుడు, మరోవైపు అనేక అంశాలు కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న సమయంలో, కేవలం వరద జలాలను వృథా కాకుండా ఆపుతామనే పేరుతో ఏపీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు ప్రతిపాదన చేయడం సరైంది కాదని తెలంగాణ వాదిస్తోంది. గతంలో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సహా కేంద్ర జలశక్తి శాఖ మంత్రిని కలిసి బనకచెర్ల ప్రాజెక్టును ఆపడానికి ప్రయత్నించారు. ఇప్పుడు నల్లమల సాగర్ పేరుతో జరుగుతున్న ఈ ప్రయత్నాలను కూడా అడ్డుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ భావిస్తోంది.




న్యాయ పోరాటంతో పాటు, కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే కేంద్ర జలశక్తి శాఖతో పాటు కేంద్ర హోమ్ శాఖకు కూడా ఈ అంశంపై లేఖలు రాసింది. కేంద్రం ఈ విషయంలో జోక్యం చేసుకుని ప్రాజెక్టును నిలిపివేయకపోతే, తప్పనిసరిగా సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేయాలని నిర్ణయించుకుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం, తాము కేవలం సముద్రంలోకి వృథాగా పోతున్న వరద నీరు ద్వారానే ఈ ప్రాజెక్టు కోసం ప్రతిపాదన చేశామని, దీనికి సంబంధించిన డీపీఆర్ కూడా సిద్ధం చేస్తున్నామని చెబుతోంది. ఏదేమైనప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రాజెక్ట్ నిర్మాణం జరగకుండా చూసేందుకే తమ ప్రయత్నాలు ఉన్నాయని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అవసరమైతే మరోసారి కేంద్ర జలశక్తి శాఖ మంత్రిని కలిసి ఒత్తిడి తెచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.


# బలవంతపు వసూళ్లు చేస్తే జైలే..

- ట్రాన్స్‌జెండర్లకు సీపీ సజ్జనార్ వార్నింగ్
- చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టీకరణ
- అమీర్‌పేటలో సుమారు 250 మందితో పోలీసుల సమావేశం
- వారి సమస్యల పరిష్కారానికి 'ప్రైడ్ ప్లేస్' ఏర్పాటు
- ప్రభుత్వ పథకాలు వినియోగించుకుని గౌరవంగా బతకాలని సూచన

హైదరాబాద్, (సిద్దిపేట పవర్):

శుభకార్యాలు, ఇతర వేడుకల వద్ద బలవంతపు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే జైలుకు పంపిస్తామని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ట్రాన్స్‌జెండర్లను హెచ్చరించారు. ఇటీవల కాలంలో వీరిపై ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పోలీసులు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారు. ఈ మేరకు అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో సుమారు 250 మంది ట్రాన్స్‌జెండర్లతో సీపీ సజ్జనార్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివాహాలు, ఇతర కార్యక్రమాల్లో గుంపులుగా వెళ్లి ప్రజలను ఇబ్బంది పెట్టడం, పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేయడం వంటి చర్యలను మానుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకొని గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. కొంతకాలంగా ట్రాన్స్‌జెండర్ల మధ్య గ్రూపు తగాదాలు, ఆధిపత్య పోరు పెరిగిపోయాయని, ఇది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న సీఐడీ, మహిళా భద్రతా విభాగం అదనపు ఏడీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారం కోసం 'ప్రైడ్ ప్లేస్' అనే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తమకు ఎలాంటి సమస్య ఎదురైనా, వేధింపులకు గురైనా తక్షణమే ఈ విభాగాన్ని సంప్రదించవచ్చని ఆమె సూచించారు. వారి సమస్యల పరిష్కారానికి మహిళా భద్రతా విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చారు సిన్హా హామీ ఇచ్చారు.





# సీఎం రేవంత్‌రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారు

- స్థానిక ఎన్నికల ఫలితాలు అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయన్న ఈటల
- కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని విమర్శ
- కవిత చేసిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్
- ప్రజా సమస్యలను పక్కన పెట్టి మెస్సీతో ముఖ్యమంత్రి మ్యాచ్ ఆడుతున్నారని మండిపాటు

హైదరాబాద్, (సిద్దిపేట పవర్):

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈవెంట్ మేనేజర్‌లా వ్యవహరిస్తున్నారని, ప్రజా సమస్యలు పక్కన పెట్టి మెస్సితో ఫుట్ బాల్ ఆడుతున్నారని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. సింగరేణి కార్మికులకు ఇండ్లు బాగుచేయడానికి, సిబ్బందికి జీతాలు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ సింగరేణి డబ్బులు రూ.100 కోట్లు పెట్టి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతున్నారని ధ్వజమెత్తారు. MCRHRD లో సీఎం ప్రాక్టీస్ చేయడానికి ఫుట్‌బాల్ కోర్టు కోసం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టారని ఆరోపించారు. అప్పు తెచ్చుకుంటే తప్ప జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలోని కమలాపూర్ మండల కేంద్రంలోని తన నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అప్పు తెచ్చుకుంటే తప్ప జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు కానీ పేదల ఇళ్లను కూలుస్తున్న హైడ్రా పెద్దల కబ్జాను పట్టించుకోవడం లేదన్నారు.

**కాంగ్రెస్ 50 శాతం సీట్లు కూడా గెలవలేదు:**

స్థానిక సంస్థల్లో పార్టీ గుర్తులు ఉండవని స్థానిక సంస్థల ఎన్నికలంటేనే అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయన్నారు. నిధులు వస్తాయని అభిప్రాయం ఉంటుంది. ప్రభుత్వం ఉన్నా కూడా కాంగ్రెస్ పార్టీ 50 శాతం సీట్లు కూడా గెలవలేదని గెలిచిన వారిని తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శిచారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంత విముఖత ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఊరికి వెళ్లిన భర్తకు పెన్షన్ ఉంటే ఆయన చనిపోతేనే భార్యకు వస్తుంది తప్ప భార్యకు వయసు మీద పడిన కూడా పెన్షన్ రావడం లేదన్నారు. భర్తలు చనిపోయిన వారికి కూడా పెన్షన్ రావడం లేదు. అప్లికేషన్ పెట్టుకున్న పెండింగ్‌లోనే ఉన్నాయి. గ్యాస్ సిలిండర్లకు ఇస్తామన్న సబ్సిడీ డబ్బులు కూడా జమ చేయడం లేదన్నారు. వారు ఇచ్చిన హామీలు.. రైతుబంధు, మహిళలకు 2500, యువతకు నాలుగు వేలు ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదని ఆరోపించారు. ఈ ప్రభుత్వం మాటల గారడితో మీడియాను మేనేజ్ చేసి ప్రజలను అదరగొట్టి ఈవెంట్ మేనేజ్మెంట్‌లాగా నడిపిస్తుంది కానీ ప్రజా ప్రభుత్వం లాగా కొనసాగడం లేదన్నారు. సర్పంచ్‌లకు వార్డు మెంబర్లకు కూడా విపరీతంగా డబ్బులు ఖర్చు పెట్టి వారి ఖాతాలో వేసుకోవడం కాదు ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలన్నారు.

**కవిత ఆరోపణలపై విచారణ చేపట్టాలి:**

బీఆర్ఎస్ వేల కోట్ల కుంభకోణం చేసిందని కేసీఆర్ కూతురు కవిత పదేపదే మాట్లాడుతున్నారు. కవిత చేసిన ఆరోపణలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కూడా ఇలానే అదరగొట్టి మీడియాను మేనేజ్ చేసి అహంకారంతో వ్యవహరిస్తే ఏం జరిగిందో చూశామని.. ప్రజలు సమయం సందర్భం వచ్చినప్పుడు విజ్ఞత ప్రదర్శిస్తారన్నారు. రెండవ మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో క్యారెక్టర్ కమిట్మెంట్ ఉన్న వారిని మీతో ఉండి పని చేసే వారిని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**నా సొంత ఊర్లో ఓడిపోయాననే వార్తా కోసం తాపత్రయపడ్డారు:**

ఎవరెవరు కలిసి ఖర్చు పెట్టారు ఆ పైసలు ఎక్కడి నుంచి వచ్చాయని లోతులకు పోలేను కానీ.. కమలాపూర్‌లో సతీష్‌ను ఓడిస్తే.. ఈటల రాజేందర్ ని ఓడగొట్టినట్లే.. సొంత ఊరులో ఓడిపోయాడు అనే వార్త రాయించవచ్చు అని తాపత్రయ పడ్డారు.. కానీ దానిని తొక్కిపడేసి కమలాపూర్ ప్రజలు ధర్మాన్ని న్యాయాన్ని గెలిపించి గరీబ్ బిడ్డను గెలిపించినందుకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. గూడూరులో కూడా చాలా గొప్ప మెజారిటీతో గెలిపించారని చెప్పారు. కొంతమంది పిచ్చి కుక్కల్లా మాట్లాడుతూ ఉంటారు. కానీ కేసీఆర్ రాష్ట్రం అంతటా ముఖ్యమంత్రిగా ఉన్నారు. కానీ వేరే నియోజకవర్గంలో ఇలాంటి అభివృద్ధి ఎందుకు జరగలేదు. స్థానికంగా ఉన్న నాయకుడు పట్టి అభివృద్ధి ఉంటుందని తెలుసుకోవాలన్నారు. మావాళ్ళు గొప్పగా కొట్లాడారు.. నువ్వా నేనా అన్నట్లు పోటీ ఇచ్చారు. వీణవంక హుజూరాబాద్ జమ్మికుంట ఇల్లందకుంట నాలుగు మండలాలకు 17వ తేదీ ఎన్నికలు జరగబోతున్నాయి. కాబట్టి ఆచితూచి ఆలోచించి ఓటు వేయాలని కోరారు. వచ్చే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా కష్టపడి పని చేసి గెలుచుకోవడానికి ప్రయత్నం చేస్తామన్నారు. పంచాయతీ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థులు తమ పార్టీ తరఫునే గెలిచినట్లుగా చెబితే రూ. 510 లక్షలు ఇస్తామనే చిల్లర ప్రయత్నం కొనసాగుతోందని విమర్శించారు.

**సోషల్ మీడియా పోస్టులపై స్పందన:**

నేను భారతీయ జనతా పార్టీ ఎంపీగా కొంతమంది సోషల్ మీడియాలో పెట్టిన పోస్టుల గురించి స్పందించలేను కానీ అవగాహన లేని పిచ్చోళ్ళు పెట్టే పోస్టులు అవి అన్నారు. రాజేందర్ ఏ పార్టీలో ఉన్నారో వారే చెప్పాలి. ప్రజలన్నీ గమనిస్తున్నారు. ఆ పోస్టుల గురించి సమయం వచ్చినప్పుడు పార్టీనే తెలుస్తుందన్నారు.



# రెండో దశ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధం

మొదటిపేజీ తరువాయి




వినియోగించుకునేందుకు పట్టణాలు, ఉపాధి ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తమ స్వగ్రామాల బాట పట్టారు. దీంతో శనివారం సాయంత్రం నుంచే ప్రధాన రహదారులు, జాతీయ రహదారులపై వాహనాల రద్దీ పెరిగింది. ముఖ్యంగా హైదరాబాద్ సహా ప్రధాన పట్టణాల నుంచి జిల్లాల వైపు వెళ్లే మార్గాల్లో పలు చోట్ల ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడ్డాయి.

ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామ పంచాయతీలను మినహాయించి రెండో దశలో మొత్తం 3,911 గ్రామ పంచాయతీలకు సర్పంచుల పదవుల కోసం, 29,903 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికలతో గ్రామీణ పాలనలో కీలకమైన ప్రజాప్రతినిధుల ఎంపిక పూర్తవుతుందని అధికారులు పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన భద్రతా చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేసింది. పోలింగ్ రోజున ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# తిరువనంతపురంలో బీజేపీ చారిత్రాత్మక విజయం..

మొదటిపేజీ తరువాయి



ఎల్డీఎఫ్‌ను ఓడించడానికి క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి కారణమని ఆయన పేర్కొన్నారు.

తిరువనంతపురంలో గెలుపు కోసం కృషి చేసిన బీజేపీ కార్యకర్తలను ఆయన అభినందించారు. కేరళ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని, ఇదే విషయాన్ని తిరువనంతపురం ప్రజలు విశ్వసించారని అన్నారు. తిరువనంతపురం అభివద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బీజేపీ కృషి చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ నేతలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను తాను చాలాసార్లు ప్రశ్నించానని, వారి పాలన నుంచి ప్రజలు బయటపడాలని కోరుకున్నారని అన్నారు. ఈ ఫలితాలు కూడా అదే విషయాన్ని తెలియజేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. మొత్తం 101 వార్డుల్లో బీజేపీ 50 స్థానాల్లో గెలుపొందగా, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు 2 స్థానాల్లో విజయం సాధించారు.

# ఐబొమ్మ రవి కస్టడీలో ఉండగా అఖండ 2 పైరసీ ఎలా వచ్చింది?

- థియేటర్లలో అధిక ధరలతో సామాన్యులను దోపిడీ చేస్తున్నారన్న నారాయణ
- ప్రభుత్వాలు మల్టీప్లెక్స్‌లను కట్టడి చేయాలని డిమాండ్
- టికెట్ల ధరల వల్లే ప్రేక్షకులు థియేటర్లకు దూరమవుతున్నారని వ్యాఖ్య

హైదరాబాద్, (సిద్దిపేట పవర్):



సినిమా థియేటర్లు, మల్టీప్లెక్స్‌లు మితిమీరిన టికెట్ ధరలు, అధిక ధరలకు అమ్ముతున్న స్నాక్స్‌తో సామాన్యుల జేబులు గుల్ల చేస్తున్నాయని సీపీఐ నేత నారాయణ తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని థియేటర్ల యాజమాన్యాల దోపిడీని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు. నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ2' చిత్రం విడుదలైన రోజే పైరసీకి గురైన ఘటనపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఐబొమ్మ రవిని ఉరితీయాలని కొందరు డిమాండ్ చేస్తున్నారని, అయితే అలా చేసినంత మాత్రాన పైరసీ ఆగదని నారాయణ స్పష్టం చేశారు. అసలు నిందితుడు పోలీసు కస్టడీలో ఉండగానే సినిమా ఎలా బయటకు వచ్చిందని ఆయన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

పైరసీకి మూల కారణాలు వ్యవస్థాగత లోపాలలోనే ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం టికెట్ ధరలు పెంచుకుని లాభాలు పొందాలనుకోవడం సరికాదన్నారు. ప్రేక్షకులపై ఇలా ఆర్థిక భారం మోపడం వల్లే వారు పైరసీ వంటి ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారని, అందుకే థియేటర్లకు జనం రావడం తగ్గిపోయిందని విశ్లేషించారు.

# హైదరాబాద్‌లో మెస్సీ మానియా !

మొదటిపేజీ తరువాయి

వెంటనే సింగరేణి ఆర్ఆర్ జట్టు ఆధిపత్యం చెలాయించింది. సీఎం రేవంత్ రెడ్డి మైదానంలోకి దిగిన తర్వాత జట్టు మరింత జోష్‌తో ఆడింది. ఆయన స్వయంగా గోల్స్ కొట్టడంతో స్టేడియం అంతా "రేవంత్... రేవంత్" అంటూ నినాదాలు చేసింది. మెస్సీ మైదానంలోకి అడుగుపెట్టగానే వాతావరణం మరింత వేడెక్కింది. ఆయనతో పాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ కూడా పాల్గొనడంతో మ్యాచ్ ఇంకా ఆకర్షణీయంగా సాగింది. మ్యాచ్ అనంతరం మెస్సీ, రేవంత్ రెడ్డి స్టేడియం అంతా కలయదిరుగుతూ ప్రేక్షకులకు అభివాదం చేశారు. అభిమానులు చేతులు ఊపుతూ, నినాదాలు చేస్తూ వారిని ఉత్సాహపరిచారు.

కోల్‌కతాలో జరిగిన అవాంఛిత ఘటనల నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. వేలాది మంది పోలీసులు మోహరించడంతో ఈవెంట్ సజావుగా సాగింది. మెస్సీకి 'జెడ్' కేటగిరీ భద్రత కల్పించారు.

మొత్తంగా మెస్సీ రాకతో హైదరాబాద్ నగరం ఫుట్‌బాల్ జ్వరంలో మునిగిపోయింది. ఈ మ్యాచ్ తెలంగాణలో క్రీడల అభివృద్ధికి కొత్త ఊపిరి పోస్తుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




## హాస్టల్ విద్యార్థులకు పట్టెడన్నం పెట్టలేరా?

మొదటిపేజీ తరువాయి

మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని హాస్పిటల్ పాలవుతున్నారు. మొన్న షామీర్‌పేట బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు ఏకంగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లే పరిస్థితి వచ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విద్యార్థులే ఫిర్యాదు చేశారు. నిన్న మాదాపూర్‌లోని చందునాయక్ తండాలో మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు దవాఖానలో చేరారు. ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలో బాగ్ లింగంపల్లి మైనార్టీ గురుకులంలో కలుషిత ఆహారం తిని 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. రేవంత్ రెడ్డి విజన్ 2047 అని డబ్బా కొట్టుకుంటున్నాడు. ఇది విజన్ 2047 కాదు.. విద్యార్థుల పాలిట పాయిజన్ 2047గా మారింది. రేవంత్ రెడ్డి పిల్లల పాలిట పాయిజన్ 2047గా మారిండు. నీకు నిజాయితీ ఉంటే గురుకులాల్లోని పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి మళ్లీ హాస్టల్‌కి వెళ్ళము అని భయపడి చెబుతున్నారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకుతున్నారు. కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో మంచి నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందేది. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారు, అన్నం ఉడకడం లేదు, సరైన భోజనం పెట్టట్లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుట్‌బాల్ ఆడడంలో ముఖ్యమంత్రి బిజీగా ఉంటాడు. మెస్సితో ఫుట్‌బాల్ ఆడటానికి మేస్త్రి కోట్లు ఖర్చు చేస్తున్నాడు. ఈరోజు రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే రాహుల్ గాంధీ రాడు. 160 మంది ఆటో డ్రైవర్లు చనిపోతే రాడు. 116 మంది విద్యార్థులు చనిపోతే రాడు. 42 శాతం రిజర్వేషన్ కోసం బీసీలు పోరాటం చేస్తున్నా రాడు. రాష్ట్రంలో ఎన్ని సమస్యలు ఉన్నా ముఖం చాటేసి, ఈరోజు ఫుట్‌బాల్ మ్యాచ్ చూడటానికి వస్తున్నాడు. రాహుల్ గాంధీ ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వచ్చి రేవంత్ రెడ్డి ఆడే ఫుట్‌బాల్ మ్యాచ్ చూసి పరవశిస్తాడంట. కలుషిత ఆహారంతో కడుపునొప్పి భరించలేక ఏడుస్తున్న విద్యార్థుల కన్నీళ్లు చూడు రాహుల్ గాంధీ అని హరీష్ ఎద్దేవా చేశారు.

విద్యార్థులకు పాడైన భోజనం పెట్టి వారి ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ మండిపడ్డారు. బాగ్‌లింగంపల్లి మైనారిటీ గురుకులంలో ఫుడ్ పాయిజన్ ఘటనపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత విషయంలో నిర్లక్ష్యం తగదని సూచించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించే లక్ష్యంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి సకల వసతులు కల్పించిందని గుర్తుచేశారు. 2016లో బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులాన్ని ఏర్పాటు చేయగా బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. నాడు విద్యార్థులకు నాణ్యమైన విద్య, మంచి ఆహారం అందించామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను, విద్యార్థులను పట్టించుకోకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయని మండిపడ్డారు.



## మోడ్రన్ స్లాటర్ హౌసులు లతోనే మూసి బ్యూటిఫికేషన్

- హైడ్రాతో పేదలకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదు
- చెరువులను కాపాడాలంటే పేదలకు ఆల్టర్నేట్ గా ఇల్లని ఇవ్వాలి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్

**హైదరాబాద్, (సిద్దిపేట పవర్):**

మనం అత్యధికంగా మాంసం తినేవాళ్ళం ఇది మన సంస్కృతిలో భాగం..అరె కటిక వాళ్లతో పాటు చాలా మంది అనేక కులాల వాళ్లు ఈ వ్యాపారం చేసుకుంటున్నారు... వారికి సంబంధించి మోడ్రన్ స్లాటర్ హౌస్ లు రావాల్సిన అవసరముంది... తెలంగాణ వచ్చిన తర్వాత కొన్ని మోడ్రన్ స్లాటర్ హౌస్ లు కట్టుకోవటం జరిగింది.. కానీ ఏషియా బిగ్గెస్ట్ మండిలో మాత్రం స్లాటర్ హౌస్ లు కట్టుకోలేకపోయాం... దాని కోసం రూ. 56 కోట్లు సాంక్షన్ అయ్యాయంట. ఎంత ఖర్చు అయిన సరే స్లాటర్ హౌస్ లు కట్టాల్సిందే.. ఇక్కడ వానాకాలం వస్తే పరిస్థితి భయంకరంగా ఉంటోంది. నేను కొన్ని వీడియోలు కూడా చూశాను..మంచి స్లాటర్ హౌస్ లు నిర్మిస్తే వ్యాపారం చేసే వాళ్లంతా కూడా మార్కెట్ లోకి వస్తారు. రోడ్ క్లియర్ అవుతోంది..మూసీ రివర్ ఫ్రంట్ అంటూ ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ నుంచి వేల కోట్ల రూపాయలు తెచ్చే ప్రయత్నం తెస్తోంది..అలా బ్యూటీఫికేషన్ ఇక్కడ జరగాలంటే మోడ్రన్ స్లాటర్ హౌస్ లు రావాలి అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. జాగృతి జన యాత్రలో భాగంగా శనివారం జియాగూడ, బహదూర్పుర, చాంద్రాయణగుట్ట తదితర ప్రాంతాల్లో యాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ జియాగూడ స్లాటర్ హౌస్ కు వస్తుంటే కరన్ సింగ్ రోడ్డు నుంచి ఇక్కడి వరకు రోడ్డు మీదనే మేకలు అమ్ముతున్నారు.. ఇక్కడి 100 ఫీట్ల రోడ్డును దేని కోసమే తవ్వి వదిలేశారు. ఇప్పుడు ఆ వైపే రోడ్డు లేకుండా పోయింది..ఇదే రోడ్డు లో జడ్జిలు, లాయర్లు పోతుంటారు. అట్లాంటి రోడ్డు లో కూడా కనీస సౌకర్యాలు లేవు..ఓ వైపుమూసీ బఫర్ జోన్ పేద ప్రజల, ఇటు వైపేమో సరైన సౌకర్యాలు లేవు..దీని మీద ప్రభుత్వం కచ్చితంగా దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.బహదూర్ పుర నియోజకవర్గంలో పేద ప్రజలు చాలా మందికి ఇళ్లు లేవు..అదే విధంగా భర్త చనిపోయిన స్త్రీలకు పదేళ్లుగా పెన్షన్ రావటం లేదు..ఎన్ఎం గూడలో లోన్లు కూడా రావటం లేదని ప్రజలు చెబుతున్నారు.. ప్రభుత్వం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి పెన్షన్లు, లోన్లు వచ్చే ఏర్పాట్లు చేయాలి..హైదరాబాద్ లో ఎక్కడికి వెళ్లినా సరే ప్రజలు రోడ్లు, మురుగు నీళ్లు, డ్రైనేజీ సమస్యలు చెబుతున్నారు..ఈ సమస్యలను తీర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక కిషన్ బాగ్ లో పేదల ఇళ్లను కూల్చేందుకు హైడ్రా ప్రయత్నం చేస్తున్నట్లు తెలిసిందని ఇక్కడి నాలుగు ఇళ్లకు మార్క్ కూడా చేశారంట.. చెరువులను కాపాడాలనుకుంటే పేదలకు అల్టర్ నేట్ గా ఇళ్లను ఇవ్వాలి.. పేదలకు హైడ్రా అన్యాయం చేస్తామంటే ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని స్పష్టం చేశారు.



## నాలుగు గ్రామాల సంపూర్ణ అభివృద్ధికి కృషి

- కాంగ్రెస్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలి.
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి, డిసెంబర్ 13(సిద్దిపేట పవర్):**

వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలంలోని కన్మనూరు, బలిజపల్లి, చిన్నమునగల్‌చేడు, పెద్దమునగల్‌చేడు గ్రామాలను అన్ని రంగాల్లో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలను సందర్భంగా శనివారం ఆయన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల తరపున నాలుగు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఇందిరమ్మ రాజ్యంలో గ్రామీణ పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, మహిళలకు వడ్డీలేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. రాబోయే మూడు సంవత్సరాలు, ఆపై పది సంవత్సరాలు కలిపి మొత్తం 13 ఏళ్లు కాంగ్రెస్ పార్టీయే అధికారంలో కొనసాగుతుందని తెలిపారు. పొరపాటున ఇతర పార్టీల అభ్యర్థులు గెలిస్తే గ్రామాల్లో అభివృద్ధి ఆగిపోతుందని, ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా, వార్డు సభ్యులుగా అఖండ మెజారిటీతో గెలిపిస్తే నాలుగు గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెల్టూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పెద్దమందడి సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యరెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రెండవ విడత పంచాయతీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**బూర్గంపాడు డిసెంబర్ 13(సిద్దిపేట పవర్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లాలో రెండవ విడతలో జరగబోయే పంచాయితీ ఎన్నికలకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటనను విడుదల చేశారు. మొత్తం 766 పోలింగ్ స్థానాలలోని పోలింగ్ కేంద్రాలలో పోలీస్ శాఖ తరపున పూర్తిస్థాయి బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సుమారుగా 1500 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.1392 పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 878, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 179, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 285, క్మావోయిస్టు ప్రభావిత పోలింగ్ కేంద్రాలు 50 లను గుర్తించినట్లు తెలిపారు. ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టే విధంగా ఎవరైనా నగదు, మద్యం వంటి వాటితో పట్టుబడితే చట్టపరంగా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.




## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన సోంపల్లి నూతన పాలకవర్గం

- నూతన సర్పంచ్ తాటి లక్ష్మి ఉప సర్పంచ్ పండగ సౌజన్యకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పాయం

**బూర్గంపాడు డిసెంబర్ 13(సిద్దిపేట పవర్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ప్రజా భవన్ లో గ్రామ కమిటీ అధ్యక్షులు నస్కూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సోంపల్లి పంచాయతీ నూతన సర్పంచ్ తాటి లక్ష్మి తో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో ఘన విజయం సాధించిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు మణుగూరులోని ప్రజా భవన్ లో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల నమ్మకానికి తగిన విధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రజా సేవలో నిబద్ధతతో పని చేసి గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సోంపల్లి పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రచారం ముగిసిన తర్వాత ఆన్‌లైన్ పోల్ కేసు నమోదు

**కరీంనగర్, డిసెంబర్ 13(సిద్దిపేట పవర్):**

ఇన్‌స్టాగ్రామ్‌లో మాక్ పోల్ నిర్వహణ

కరీంనగర్ జిల్లా, చిగురుమామిడి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత కూడా ఆన్‌లైన్‌లో మాక్ పోల్ నిర్వహించినందుకు గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదైంది. మండల నోడల్ అధికారి, తహశీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు, "indurthi panchayath" అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఇందుర్తి అభ్యర్థుల పేర్లతో పోల్ నిర్వహించడం ద్వారా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (MCC)ను ఉల్లంఘించారు. ప్రచారం గడువు (డిసెంబర్ 12, సాయంత్రం 5 గం.) ముగిసిన తర్వాత కూడా రాత్రి 9:00 గంటలకు ఈ పోల్ నిర్వహించడం ఓటర్లను ప్రభావితం చేసే చర్యగా పరిగణించారు. గుర్తుతెలియని నిందితులపై భారతీయ న్యాయ సంహిత (BNS)లోని సెక్షన్ 174 కింద చిగురుమామిడి పీఎస్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## ఉప్పల్ స్టేడియం బందోబస్తుపై డ్రోన్ నిఘా

**నేరేడుమెట్ డిసెంబర్ 13(సిద్దిపేట పవర్):**

ఉప్పల్ క్రికెట్ స్టేడియం పరిసరాల్లో కొనసాగుతున్న బందోబస్తును రాచకొండ సీపీ సుధీర్‌బాబు డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షించారు. కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నుంచి మొత్తం భద్రతా ఏర్పాట్లను గమనిస్తూ, ఫీల్డ్‌లోని పోలీసు అధికారులకు ప్రత్యక్షంగా సూచనలు జారీ చేశారు. లైవ్ డ్రోన్ ఫీడ్‌ల ఆధారంగా రియల్‌టైమ్ దిశానిర్దేశాలు అందించారు. దుర్బల ప్రదేశాలు, రద్దీగా మారే ప్రాంతాలను డ్రోన్‌లతో స్కాన్ చేస్తూ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. లైవ్ ఏరియల్ ఇన్‌పుట్‌లతో జనసమూహ నిర్వహణను సమర్థంగా చేపట్టి, ప్రజలు తమ గమ్యస్థానాల వైపు సజావుగా కదిలేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉప్పల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన అడ్వాన్స్‌డ్ టెక్నలాజికల్ ఫ్యూజన్ సెంటర్ 24 గంటలూ పనిచేస్తోందని సీపీ తెలిపారు. జనసమూహ కదలికలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, సున్నిత ప్రాంతాల పర్యవేక్షణ కోసం డ్రోన్ ఫీడ్‌లతో పాటు మొత్తం 375 నిఘా కెమెరాలను వ్యవస్థకు అనుసంధానించినట్లు వెల్లడించారు. లైవ్ ఫీడ్‌లను నిరంతరం విశ్లేషిస్తూ, అవసరమైన సమాచారాన్ని సంబంధిత విభాగాలు మరియు ఫీల్డ్ అధికారులకు వెంటనే చేరవేసి ప్రభావవంతమైన బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం

- హనుమాన్ ఆలయాలలో ప్రత్యేక పూజలు అన్నదానం
- ఆలయాల్లో చందన అలంకరణ, పంచామృత అభిషేకం
- భక్తి మార్గంతో మనసు ప్రశాంతత
- భగవత్ కార్యాం లో భాగస్వాములు కావాలి
- దేశాయిపేట మెట్టు రాములు శర్మ





**కొడిపల్లి సిద్దిపేట పవర్ ప్రతినిధి :-**

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందనలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,కుటుంబ సభ్యులు ఎన్నారై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి , పట్లోరి బాలకిషన్ రావు , లింబాద్రి రావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు

# ఉద్యోగుల ఐక్యతకు క్రికెట్ పోటీలు

- ఫాదర్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నీ
- మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్




**సిద్దిపేట పవర్ ప్రతినిధి అనంతపురం**

ఉద్యోగుల ఐక్యత కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉద్యోగస్తులకు ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం ఉద్యోగులకు స్ఫూర్తినిస్తుందని ఏపీ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి అన్నారు అనంతపురం జిల్లా వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫాదర్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్ సెమీఫైనల్ పోటీలు ఆర్డిటి మైదానంలో ప్రారంభమయ్యాయి ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మచ్చా రామలింగారెడ్డి గౌరవ అతిథిగా యుగంధర్ రెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి, ఆర్గనైజింగ్ సెక్రటరీ విజయరాజు జాయింట్ సెక్రెటరీ శ్రీధర్ ఇతర అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అనంతపురం జిల్లాలో ఉద్యోగుల కోసం ఒక ప్రత్యేక క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని నిత్యం పనిఒత్తిడిలో ఉన్నటువంటి ఉద్యోగులకు ఇటువంటి పోటీలు నిర్వహించడం ద్వారా వారిలో నూతన ఉత్సాహాన్ని నింపడానికి ఎంతగానో ఉపయోగపడతాయని మచ్చా అన్నారు జిల్లాలోని 20 టీములు ఉద్యోగస్తుల క్రికెట్ జట్లు ఈ పోటీల్లో పాల్గొనడం ఒక మంచి పరిణామం అని ఇది ఇతర జిల్లాలకు కూడా స్ఫూర్తినిస్తుందని ఇటువంటి పోటీలు నిత్యం నిర్వహించడం ద్వారా ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని క్రికెట్ క్రీడ కూడా స్ఫూర్తినిస్తుందని మచ్చా అన్నారు జిల్లా కార్యదర్శి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగులకు ప్రత్యేక టోర్నమెంట్ నిర్వహించడం గత 30 సంవత్సరాలుగా మచ్చా రామలింగారెడ్డి నాయకత్వంలో ఈ టోర్నమెంట్ జరుగుతున్నాయని ఇది ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు మొదటి సెమి ఫైనల్ మ్యాచ్ గుంతకల్ రైల్వే జట్టు, కదిరి టీచర్స్ జట్లు మధ్య సెమీఫైనల్ పోటీని మచ్చా రామలింగారెడ్డి బ్యాటింగ్ చేసి లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో అంపైర్లు వెంకటేష్ నవీన్ సీనియర్ క్రికెటర్లు వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు రేపు ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉంటుందని అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.విజయరాజు తెలిపారు



# మల్లన్న కళ్యాణానికి మల్లన్న ఆలయం ముస్తాబు

**కొమురవెల్లి, డిసెంబర్ 13 (సిద్దిపేట పవర్)**



రేపు కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణం జరగనున్న నేపథ్యంలో మల్లన్న క్షేత్రం ముస్తాబవుతోంది. తోట బావి వద్ద జరిగే కల్యాణ మహోత్సవం కోసం చలువ పందిళ్లు వేసి, వేదికను అన్ని హంగులతో తీర్చిదిద్దారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ వర్గాలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.ఈ సారి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు మంత్రి కొండా సురేఖ అందించనున్నారు..భక్తులు చూసేలా L E D స్క్రీన్ లు, మెడికల్ సిబ్బంది, రెస్ట్ రూమ్స్ అన్ని సిద్ధం చేశామని ఆలయ ఈవో తెలియజేశారు..

# అబద్ధపు హామీలకు మోసపోవద్దు

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల, డిసెంబర్ 13 (సిద్దిపేట పవర్)**



దూల్మిట్ట మండలంలోని కూటిగల్, రెడ్యానాయక్ తండా గ్రామాలలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్ని హామీలు ఇచ్చిందో మీకు అందరికీ తెలుసు, ఇపుడు కూడా మీరు అలాంటి హామీలు నమ్మి మీరు మరోమారు మోసపోవద్దు అని ఆయన తెలిపారు..గ్రామాల్లో బి.ఆర్.ఎస్.పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలి అని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు..

# విధులు సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు తప్పవు..!

- జిల్లా కలెక్టర్ హైమావతి

**దుబ్బాక, (సిద్దిపేట పవర్), డిసెంబర్ 13:**



అధికారులు ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించకుంటే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో ఎంపీడీవో జనార్ధన్ విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల డ్యూటీలు ఎవరు సక్రమంగా నిర్వహించకుంటే వారిని విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిచిన వార్డు సభ్యులను, ఉప సర్పంచ్ ఎన్నిక జరిగే వరకు బయటకు వదలకూడదని ఎన్నికల అధికారులకు సూచించారు. ఎన్నికలు సజావుగా సాగడానికి అధికారులు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ఉన్న అధికారులకు ఆయా గ్రామపంచాయతీ అధికారులు చూసుకోవాలని సూచించారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న అధికారులకు ఎలాంటి అసౌకర్యాలు కలిగిన పంచాయతీ కార్యదర్శులదే బాధ్యత అని హెచ్చరించారు. మా అధికారులు నిర్వహణ కార్యక్రమంలో లోపాలు ఉన్నాయని వారి తరఫున నేను క్షమాపణలు అడుగుతున్నానన్నారు. మరోసారి ఇలాంటి ఏర్పాట్లు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎంపీడీవోను హెచ్చరించారు.

# నేడే " సర్పంచ్ అభ్యర్థుల " భవితవ్యం..!

- ప్రశాంతంగా ఎన్నికల నిర్వహనకు సహకరించాలి

**దుబ్బాక, (సిద్దిపేట పవర్), డిసెంబర్ 13:**




గ్రామానికి ప్రథమ పౌరుడు గ్రామ సర్పంచ్.. నేడు గ్రామ అభివృద్ధి కోసం ఓటర్లు అలోచించడం లేదు. ఓటుకు నోటు...అంటున్నారు. దుబ్బాక మండలంలో ఉన్న 21 గ్రామాలకు నేడు ఆదివారం ఎన్నికలు జరగనున్నాయి. సాయంత్రం లోపు సర్పంచ్ అభ్యర్థుల బావితం బయట పడనుంది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించలని ఎన్నికల అధికారులు సూచించారు. గ్రామానికి సర్పంచ్ కీలక వ్యక్తి అని అన్నారు.

# క్రైస్తవ మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి


- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సికింద్రాబాద్, డిసెంబర్ 13 ( సిద్దిపేట పవర్ )::**



క్రైస్తవ మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. ఇండియన్ క్రిస్టియన్ జర్నలిస్ట్స్ కలెక్టివ్ ఆధ్వర్యంలో సీఎస్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా చర్చిల నిర్మాణాలు, మరమ్మతులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సౌకర్యాల్లేని ఇండిపెండెంట్ చర్చిలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను సూచించినట్లు తెలిపారు. పాస్టర్లకు నెలకు రూ.2 వేల ఆర్థిక సహాయం అందిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చామని, ఇప్పటికే 7 వేల మందికి అందిస్తున్నామని చెప్పారు. రిజిస్ట్రేషన్ సమస్యల కారణంగా కొందరు పాస్టర్లు లబ్ధి పొందలేకపోతున్నారని పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ మాట్లాడుతూ ఒక్క ఏడాదిలోనే చర్చిల నిర్మాణాలు, స్మశానవాటికల అభివృద్ధికి ప్రభుత్వం సుమారు రూ.130 కోట్లు ఖర్చు చేసిందన్నారు. రాజ్యాంగ హక్కులు, మత స్వేచ్ఛపై జరుగుతున్న దాడులపై క్రిస్టియన్ జర్నలిస్టులు సమాజ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ క్రిస్టియన్ జర్నలిస్టులు ఒకే వేదికపై క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం హర్షణీయమన్నారు. పాస్టర్లు పురుషోత్తం, సుశీల్ విక్టర్ క్రిస్మస్ సందేశం అందించారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్ లూక్, మాజీ సీఎస్ మిన్ని మ్యాథ్యూ, మాజీ డీజీపీలు స్వరణ్‌జిత్ సేన్, బాబూరావు, డీ.టి. నాయక్, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ సబిత, ప్రొఫెసర్ స్టీవెన్సన్, సీనియర్ జర్నలిస్టులు జాన్ శశిధర్, సుశీల్ రావు, జోనా రామారావు, జాషువ శ్యాంసన్, జోయెల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కెన్యాలో తెలుగు ఎన్నారై ల ఔదార్యం.



- మొంబాసాలోని అనాథశ్రమంలో అన్నదానం..
- విద్యార్థులకు స్కాలర్ షిప్ లు



**సికింద్రాబాద్, డిసెంబర్ 13 ( సిద్దిపేట పవర్ ) :**

కెన్యాలోని మొంబాసా ప్రాంతంలోని తెలుగు ఎన్నారైల అసోసియేషన్ సభ్యులు పెద్ద మనసు చూపారు. వరసగా అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. మొంబాసా ప్రాంతంలోని చైల్డ్ వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ కెన్యా అనే చిన్నారుల అనాథాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఒక నెల వయస్సు శిశువుల నుంచి టీనేజ్ వయస్సు వరకు ఉన్న 100 మంది పిల్లలకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఆర్థికంగా వెనకబడిన పేద కుటుంబాల విద్యార్థులకు స్కాలర్ షిప్ లను అందచేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బి.వెంకటేశ్వర రావుతో పాటు సభ్యులు ఎన్.వెంకటేశ్వరరావు, వెంకట రమణ, కృష్ణ సందీప్, ప్రశాంత్, పవన్, సీతారామ్,శంకర్, భారత్ భట్ పా ల్గొన్నారు. అలాగే అనంతలక్ష్మి, సౌమ్య, రాజేశ్వరి, జ్యోతి, నిత్య తదితర మహిళా సభ్యులు కూడా సేవల్లో పాల్గొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని మొంబాసా తెలుగు అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## బాగ్‌లింగంపల్లి గురుకులంలో

# ఫుడ్ పాయిజనింగ్

**మానవ హక్కుల కమిషన్ సీరియస్**

**సికింద్రాబాద్, డిసెంబర్ 13 ( సిద్దిపేట పవర్ ):**

హైదరాబాద్ లోని బాగ్‌లింగంపల్లి మైనారిటీ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ ఘటనను తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సీరియస్ గా తీసుకుంది. గురువారం రాత్రి భోజనం చేసిన అనంతరం 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంగతి విదితమే. ఈ ఘటనపై ప్రముఖ మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మనేని మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు.దీంతో రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఈ ఘటనపై విచారణకు ఆదేశించింది.

